PURCHASE DIVISION
Advice for approval for credit to supplier

Date:	8/5/23	Prepared by	Yamuna	Serial no	
Supplier name	VicNeen MEDIA			HO inward no.	
Firm/Company	Silver oak	Project Villa up	30V	HO received date	
PO/WO date	27/4/23	PO/WO No.	202304270 11	Scan ID.	

Sl no.	Bill no.	Bill date	Bill amount	Original attached
1.	50	30/4/23	4895/-	☐ Yes ☐ No
2.				☐ Yes ☐ No
3.				☐ Yes ☐ No
4.				☐ Yes ☐ No
Amount A – Bills total (Excluding Transport & Hamali Charges):				
Proof of delivery by way of: ☐ DCs/bill ☐ Steel report ☐ RMC pour report ☐ Solid block report ☐ Installation report				

MRN nos.:	20230505024	Proof of delivery matches MRN	☐ Yes ☐ No

Amount B – Other Credits : Transportation charges	
Amount C – Other Debits :	
Amount D (D=A+B-C) – Amount to be credited to the supplier:	
Amount E – PO / WO value:	4895/-
Amount F – Difference (A – E):	4895/-
Quantity received as per PO /WO	☐ Yes ☐ Excess received ☐ Short received ☐ Part received
Close PO / WO	☐ Yes ☐ No – wait for balance material ☐ Other
Payment – due date	
Remarks:	

Approved by	Purchase Officer	Purchase Manager	M D	Accountant	Accounts Manager
Name:	Yamuna				
Sign:					
Date	8/5/23	8 MAY 2023			
Approval limit	Upto 20k	Above 20k	Above 100k	Upto 20k	Above 20k

Notes: 1. In case amount to be credited to supplier and the bills total does not match, accountants to prepare JV for debit or credit. 2. This set should only have 5 documents i.e., advice to credit to supplier, original bill, proof of delivery, original purchase order with barcode, original requisition. 3. Do not attach additional documents like weighment slips, RMC batch reports, duplicate documents, Eway bills, test reports, etc. 4. In Amount A, exclude transport, Hamali charges, etc., and instead include in Amount B. 5. This report must reach HO within one working day of approval by purchase officer/purchase manager.

V Green MEDIA

TAX INVOICE

V GREEN MEDIA Pvt. Ltd.
3-6-530/2, Street No.7, Himayathnagar
Hyderabad - 500 029, T.S., India
CIN: U74300AP2011PTC075248

To,
M/s **Silver Oak Villas LLP**
5-4-187/3&4,II nd Floor, M.G Road,Secunderabad

Phone no

Invoice No.	VGM-2324-50	**Date :** 30-04-2023
Your P.O No.	20230427011	**Date :** 27-04-2023
DC No :		**Date :** 17-04-2023
Order Confirmed by :		

S. No	Description	HSN/ SAC	Qty	Rate	CGST %	SGST %	IGST %	Amount
1	Advertisement "SOR Ad in Sakshi Hyd" Size:3.7x7 cm Publication:Sakshi Date of Pub:29-04-2023	998636	1 NOS	4662.00	2.50	2.50		4662.00

		OUR	CUSTOMER
GSTIN	:	36AADCV9375P1ZC	36ADBFS3288A2Z7
TIN No.	:	36641857335	
STC No.	:	AADCV9375PSD001	
IT PAN No:		AADCV9375P	

Total Amount	4,662.00
Total CGST Amount	116.55
Total SGST Amount	116.55
Total IGST Amount	
Grand Total (INR)	**4,895.10**

Amount in Indian Rupees :
FOUR THOUSAND EIGHT HUNDRED AND NINETY FIVE AND PAISE TEN ONLY

- Payment should be made by Crossed Demand Draft / Cheque in favour **M/s V GREEN MEDIA PVT. LTD.** payable at Hyderabad.
- Interest @ 24 % p.a. is charged on unrealised payments.
- Complaints /Clarifications will not be entertained after 7days of delivery.
- Subject to Hyderabad jurisdiction only.

- E & O. E.

Bank Details : HDFC Bank Ltd.
Panjagutta, Hyderabad.
A/c : 50200033057768, IFSC CODE :

For V Green Media Pvt Ltd.

Receiver's Signature & Stamp   Prepared by   Checked by   Authorised Signatory

Purchase Order

Original

From Company:	Silveroak Villas LLP 5-4-187/3&4, IInd FloorSoham MansionM.G.Road Secunderabad,TELANGANA,500003 GSTNO:36ADBFS3288A2Z7	Delivery Location: Silver Oak Residency " ,

Supplier Details				
V Green Media Pvt.Ltd. 3-6-530/3, 1st floor, street.no.7, (opp. lane of Minerva coffee shop) Himayathnagar, Hyderabad. Hyderabad,TG,500029 GSTIN:36AADCV9375P1ZC Accounts Department,040 – 6646 4477 info@vgreenmedia.com	PO No	20230427011	Quote No	
	PO Date	27 Apr 2023	Quote Date	27 Apr 2023
	Supply Type	Purchase Order	Requisition Num	20230427005

SNo.	Item Name	Addl Spec	Qty	Rate	Dis%	Taxable Amount	GST%						Amount
							IGST%	CGST%	SGST%	IGST AMT	CGST AMT	SGST AMT	
1	PROM2067-Promotions-Design Charges-Classified Display ad Single Column--Nos.	SOR ad in Sakshi Hyd on 29-04-2023	1.00	4,662.00	0%	4,662	0%	2.5%	2.5%	0	117	117	4,895
									Total Amount ...	0	117	117	4,895

Rupees in words : Four Thousand Eight Hundred And Ninety Five Only.

Terms and Conditions:-

Additional Specifications	SOR ad in Sakshi Hyd on 29-04-2023
Tax :	Inclusive of GST and other taxes.
Delivery Date :	29-04-2023
Delivery Location :	As given above.

27/04/23 10:42:11 AM

TRN – 20230505024

13
సాక్షి రియల్టీ
శనివారం
29-4-2023

బాచుపల్లి భలే అభివృద్ధి!



- విల్లాలు, లగ్జరీ అపార్ట్‌మెంట్లకు నిలయం
- అంతర్జాతీయ విద్యా, వైద్య సంస్థలకు కేంద్రం
- మెట్రో, ఓఆర్ఆర్‌లకు కూతవేటు దూరంలోనే
- ఏటా స్థిరాస్తి ధరలలో 20–30 శాతం వృద్ధి నమోదు

మెట్రోతో ప్రధాన నగరంలోకి, ఔటర్ రింగ్ రోడ్‌తో ఇతర జిల్లా కేంద్రాలకు ప్రయాణం సులువైన తర్వాత హైదరాబాద్ రియల్టీ రూపురేఖలే మారిపోయాయి. వీటి లాభాలను పూర్తి స్థాయిలో అందిపుచ్చుకుంటున్న ప్రాంతం బాచుపల్లి. ఇప్పటికే ఎడ్యుకేషన్ హబ్‌గా పేరొందిన బాచుపల్లి.. మియాపూర్, కేపీహెచ్‌బీ మెట్రో స్టేషన్లకు, ఓఆర్ఆర్‌తో అనుసంధానమై ఉంటుంది. దీంతో మియాపూర్, గచ్చిబౌలిలోని ఐటీ కంపెనీల ఉద్యోగులు, ఓఆర్ఆర్ మీదుగా జిల్లావాసుల చూపు బాచుపల్లి ప్రాంతంపై పడింది.

సాక్షి, హైదరాబాద్: లక్షలాది ఐటీ, ఐటీ ఆధారిత ఉద్యోగులకు ఉపాధి కేంద్రాలు మాదాపూర్, గచ్చిబౌలి. వీటికి సమీపంలో కొండాపూర్, మియాపూర్, హఫీజ్‌పేట, కేపీహెచ్‌బీ, ప్రగతినగర్, నిజాంపేట్, కూకట్‌పల్లిలో ఇప్పటికే పెద్ద ఎత్తున నివాస సముదాయాలు వెలిశాయి. ఆయా ప్రాంతాలు జనావాసాలతో కిక్కిరిసిపోయాయి. దీంతో ఇప్పుడు ఐటీ ఉద్యోగులు అందుబాటు ధరల్లో గృహాలను కొనుగోలు చేసేందుకు ముందుగా ఎంపిక చేసే ప్రాంతం బాచుపల్లి. ఐటీ కార్యాలయాలకు దగ్గరగా ఉండటం, స్థానికంగా అంతర్జాతీయ విద్యా సంస్థలు, వినోద కేంద్రాలు, ఆసుపత్రులు ఉండటం బాచుపల్లికి అదనపు అంశాలు.

ఏటా 20–30 శాతం వృద్ధి..

గత కొంతకాలంలో పశ్చిమ హైదరాబాద్‌లో ధరలు అబ్‌నార్మల్‌గా పెరుగుతున్నాయి. కానీ, బాచుపల్లి స్థిరాస్తి మార్కెట్ ఏటా 20–30 శాతం స్థిరమైన వృద్ధి నమోదవుతుందని ప్రణీత్ గ్రూప్ ఎండీ నరేంద్ర కుమార్ కామరాజు తెలిపారు. తుది కొనుగోలుదారుల పెట్టుబడులకు సరైన విలువను అందించే మార్కెట్ ఇదేనని ఆయన అభిప్రాయపడ్డారు. ఇక్కడ నిర్మాణ సంస్థ, ప్రాజెక్ట్ స్థాయిని బట్టి అపార్ట్‌మెంట్ ధరలు చ.అ. రూ.5 వేల నుంచి ప్రారంభమవుతున్నాయి. మధ్యతరగతి, సంపన్న వర్గాలకు అనుకూలమైన అపార్ట్‌మెంట్లు, లగ్జరీ విల్లా ప్రాజెక్టులు ఇక్కడ కొలువై ఉన్నాయి. ఇక్కడి మౌలిక, రవాణా సదుపాయాలు చూస్తుంటే సమీప భవిష్యత్తులో మియాపూర్, కేపీహెచ్‌బీ తరహాలో బాచుపల్లి ప్రాంతం శాటిలైట్ టౌన్‌షిప్‌గా అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు.

మౌలిక వసతులతో..

నిజాంపేట్, బాచుపల్లి తదితర ప్రాంతాలను ఇది వరకు నీటి సమస్య వేధించేది. పూర్తిగా బోర్లపైనే ఆధారం. భూగర్భ జలాలు కలుషితమనే అపోహ ఉండేది. కానీ, ఇప్పుడా పరిస్థితి లేదు. జల మండలి ప్రత్యేక పైప్‌లైన్లు వేయడంతో సమస్య తీరిపోయింది. పైగా గోదావరి, మిషన్ భగీరథ నీరు బాచుపల్లి ఏరియాకు వచ్చేశాయి. దీంతో గ్రౌండ్ వాటర్ మీద ఆధారం తగ్గింది. కాలుష్యం వెదజల్లే కొన్ని పరిశ్రమలు ఔటర్ బయటకు తరలిపోనుండటంతో ఈ ప్రాంతం నివాసాలకు మరింత ఆకర్షణీయంగా మారనుందని నిర్మాణదారులు పేర్కొంటున్నారు. భారీ భవంతులు, ఆకాశహర్మ్యాలు నిర్మిస్తున్నారు. పెట్టుబడి దృష్ట్యా గతంలో కొన్న భూములను చాలా మంది అభివృద్ధికి ఇస్తున్నారు.

ఈ ఏడాది రిజిస్ట్రేషన్ గణాంకాలు	
నెల	రిజిస్ట్రేషన్ల సంఖ్య
జనవరి	2,575
ఫిబ్రవరి	2,678
మార్చి	3,989
ఏప్రిల్ (28వ తేదీ)	2,500

అన్నీ చేరువే..

ఐటీ కారిడార్‌కు బాచుపల్లి సుమారు 15 కి.మీ. దూరం ఉంటుంది. మియాపూర్, కేపీహెచ్‌బీ వంటి వాణిజ్య కేంద్రాలు చేరువలో ఉన్నాయి. నిజాంపేట, ప్రగతినగర్, బౌరంపేట, మొయినాబాద్, గాజులరామారం ఇలా చుట్టూ అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలకు రహదారులున్నాయి. మియాపూర్ నుంచి గండిమైసమ్మ మీదుగా మేడ్చల్ వరకు జాతీయ రహదారి ఉంది. పైగా ఈ ప్రాంతం ఔటర్ రింగ్ రోడ్డుకు అనుకొని ఉండడంతో ట్రాఫిక్ సమస్యలు లేకుండా సులభంగా దూర ప్రాంతాలకు తక్కువ సమయంలో చేరుకోవచ్చు. పారిశ్రామిక కేంద్రం పటాన్‌చెరు, జిల్లా కేంద్రం మేడ్చల్‌కు ఓఆర్ఆర్ దగ్గరి దారి. మియాపూర్ మెట్రో స్టేషన్, హైటెక్ సిటీ రైల్వే స్టేషన్‌కు 10 కి.మీ. దూరం ఉంటుంది. జేఎన్‌టీయూ మెట్రో స్టేషన్ 8 కి.మీ. ఇక్కడి నుంచి మెట్రోలో సిటీలోని ఏ ప్రాంతానికైనా నిమిషాల్లోనే చేరుకునే వీలుంది.

భూమ్..!

- గత ఐదేళ్లలో హైదరాబాద్‌లో భూముల కొనుగోళ్ల జోరు
- ఢిల్లీ-ఎన్‌సీఆర్ తర్వాత అత్యధిక లావాదేవీలు నగరంలోనే
- 24 డీల్స్‌తో 970 ఎకరాల స్థలాల కొనుగోలు
- దేశంలోని ఏడు నగరాల్లో 5,450 ఎకరాల భూ లావాదేవీలు
- వీటి కోసం వెచ్చించిన మొత్తం 11.2 బిలియన్ డాలర్లు
- సీబీఆర్ఈ దక్షిణాసియా తాజా నివేదికలో వెల్లడి

సాక్షి, హైదరాబాద్: హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ బూమ్ కొనసాగుతుంది. గత ఐదేళ్లలో (2018–22) హైదరాబాద్‌లో 24 భూ ఒప్పందాలలో 970 ఎకరాల స్థలాల కొనుగోళ్లు జరిగాయి. ఇందుకోసం వెచ్చించిన మొత్తం అక్షరాలా 0.9 బిలియన్ డాలర్లు. ఢిల్లీ-ఎన్‌సీఆర్ తర్వాత దేశంలో అత్యధిక స్థల లావాదేవీలు జరిగిన నగరాలలో హైదరాబాద్ రెండో స్థానంలో నిలిచిందని సీబీఆర్ఈ దక్షిణాసియా తాజా నివేదిక వెల్లడించింది.

ఖరీదు ఎక్కువ కాబట్టే..

ఇండియన్ రియల్ ఎస్టేట్: బెట్టింగ్ ఆన్ క్యాపిటల్ ఫ్యూచర్ పేరుతో విడుదలైన నివేదిక ప్రకారం.. దేశంలోని ఏడు ప్రధాన నగరాలలో గత ఐదేళ్లలో 288 భూ ఒప్పందాలు జరిగాయి. రూ.11.2 బిలియన్ డాలర్ల పెట్టుబడులతో 5,450 ఎకరాలను కొనుగోలు చేశారు. 28 శాతం వాటాతో ఢిల్లీ-ఎన్‌సీఆర్ తొలి స్థానంలో నిలిచింది. 14 శాతం వాటాతో హైదరాబాద్, ముంబై రెండో స్థానంలో ఉండగా.. బెంగళూరు 10 శాతం, చెన్నై 8 శాతం, పుణే 7 శాతం వాటాలతో ఉన్నాయి. భూమి లభ్యత, ధర విషయాలలో హైదరాబాద్‌తో పోలిస్తే ముంబైలో ఖరీదు కాబట్టి.. ముంబైలో 960 ఎకరాలకే రూ.3.8 బిలియన్ డాలర్లను వెచ్చించాల్సి వచ్చింది. అయితే ఆయా భూముల కొనుగోళ్లకు పెట్టుబడుల విషయానికొస్తే మాత్రం 3.8 బిలియన్ డాలర్లతో ఢిల్లీ-ఎన్‌సీఆర్, ముంబైలు ప్రథమ స్థానంలో ఉన్నాయి. ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో ఆ పెట్టుబడులతో 1,760 ఎకరాలు, ముంబైలో 960 ఎకరాల లావాదేవీలు జరిగాయి.

అత్యధికంగా నివాసాల కోసమే..

గత ఐదేళ్ల కాలంలో ప్రధాన నగరాల్లో జరిగిన భూముల కొనుగోళ్లలో 30 శాతం నివాస సముదాయాల అభివృద్ధి కోసం కొనుగోలు చేయగా.. 20 శాతం మిశ్రమ భవనాలు, 19 శాతం కార్యాలయాలు, 9 శాతం పారిశ్రామిక మరియు గిడ్డంగులు, 7 శాతం డేటా సెంటర్లు, 3 శాతం రిటైల్, 3 శాతం ఐకరణ్య భవన నిర్మాణాల కోసం కొన్నారు.

పీఈ పెట్టుబడుల్లోనూ టాప్..

గత ఐదేళ్ల కాలంలో దేశీయ రియల్ ఎస్టేట్ రంగంలోకి 31.8 బిలియన్ డాలర్ల ఈక్విటీ ఇన్వెస్ట్‌మెంట్స్ (పీఈ) వచ్చాయి. ఇందులో 2.24 బిలియన్ డాలర్ల పెట్టుబడులు హైదరాబాద్ స్థిరాస్తి రంగంలోకి వచ్చాయి. దేశీయ స్థిరాస్తి రంగంలో పీఈలలో హైదరాబాద్ వాటా 7 శాతంగా ఉంది. 8 బిలియన్ డాలర్ల (25 శాతం వాటా) పీఈలతో ముంబై తొలి స్థానంలో నిలిచింది. ఆ తర్వాతి స్థానంలో ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లోకి 6.6 బిలియన్ డాలర్లు, బెంగళూరులో 5.2 బిలియన్ డాలర్లు, చెన్నైలో 2.9 బిలియన్ డాలర్లు, పుణేలో 1.4 బిలియన్ డాలర్ల ప్రైవేట్ ఈక్విటీ పెట్టుబడులు వచ్చాయి. వచ్చే రెండేళ్లలో దేశీయ స్థిరాస్తి రంగంలో పీఈ పెట్టుబడులు 16–17 బిలియన్ డాలర్లకు చేరే అవకాశం ఉందని సీబీఆర్ఈ ఇండియా చైర్మన్ అన్షుమన్ మ్యాగజైన్ అంచనా వేశారు.

గత ఐదేళ్లలో నగరాల వారీగా భూ లావాదేవీలు

నగరం	ఎకరాలు	పెట్టుబడులు
ఢిల్లీ-ఎన్‌సీఆర్	1,760	3.8
హైదరాబాద్	970	0.9
ముంబై	960	3.8
బెంగళూరు	700	1.1
చెన్నై	500	0.9
పుణే	450	0.6
కోల్‌కతా	110	0.1

(బిలియన్ డాలర్లలో)

డేటా సెంటర్లకు గిరాకీ

సాక్షి, హైదరాబాద్: డేటా సెంటర్, సీనియర్ లివింగ్, స్టూడెంట్ హౌసింగ్, కోలివింగ్ వంటి ప్రత్యామ్నాయ రియల్ ఎస్టేట్ విభాగాలలో పెట్టుబడుల వరద పారుతోంది. సాంకేతిక వినియోగం పెరగడంతో డేటా భద్రత చట్టం అనివార్యమైంది. దీంతో డేటా సెంటర్లలో పెట్టుబడులు పెరిగాయని కొలియర్స్ ఇండియా డైరెక్టర్ పీయూష్ గుప్తా తెలిపారు. గడిచిన దేశీయ ప్రత్యామ్నాయ రియల్టీలో 500 మిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చాయని రిపోర్ట్ వెల్లడించింది. 2020తో పోలిస్తే ఇది 26 శాతం మేర వృద్ధి చెందిందని పేర్కొంది. అధిక నాణ్యత, సాంకేతికత, పాలన, కస్టమర్ సర్వీస్‌లలో గణనీయమైన మార్పులు వచ్చాయి. డేటా వేర్‌హౌస్‌లు, షేర్డ్ స్పేస్ (రెసిడెన్షియల్ లీజ్ మోడల్), ప్రాప్‌టెక్ వంటి కొత్త వ్యాపారాలు ఊపందుకున్నాయి. మెరుగైన పాలన, గడువులోగా డెలివరీలు, నగదు లభ్యతతో నివాస సముదాయాల మార్కెట్లో సానుకూలత కొనసాగుతుంది. ఈ-కామర్స్ డిమాండ్‌తో గత ఐదేళ్లలో పారిశ్రామిక, గిడ్డంగుల విభాగంలో నికర స్థాయిలో 1.1 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చాయి. పెట్టుబడి స్థిరమైన అభివృద్ధి పైన దృష్టిసారించారు. ప్రాపర్టీ యజమానులు గ్రీన్ బాండ్లు, గ్రీన్ ఫైనాన్సింగ్ ఎక్కువ ఆమోదం పొందుతున్నాయి.

ద్వితీయ శ్రేణి పట్టణాలలో డిమాండ్

సాక్షి, హైదరాబాద్: ద్వితీయ శ్రేణి పట్టణాలలోని ప్రాపర్టీలకు డిమాండ్ ఏర్పడింది. ప్రధాన నగరాలలో జరుగుతున్న పలు సమస్యల కారణంగా ఖరీదైన ప్రాంతాలకు బదులు ఇతర ప్రాంతాలు, హరిత భవనాలు, విస్తీర్ణం ఎక్కువగా ఉండే గృహాలను కొనుగోలు చేసేందుకు ఆసక్తిని చూపిస్తున్నారని హౌసింగ్.కామ్ కన్స్యూమర్ సెంటిమెంట్ ఔట్‌లుక్ తెలిపింది. గడిచిన కరోనా రెండో దశ ఉధృతి నేపథ్యంలో సూరత్, జైపూర్, పాట్నా, మొహాలీ, లక్నో, కోయంబత్తూర్ వంటి ద్వితీయ శ్రేణి పట్టణాలలో ఆన్‌లైన్‌లో ప్రాపర్టీల శోధన వృద్ధిని నమోదు చేశాయి. నోయిడాలోని నోయిడా ఎక్స్‌టెన్షన్, ముంబైలోని మీరా రోడ్ ఈస్ట్, అంధేరి వెస్ట్, బోరివలి వెస్ట్, బెంగళూరులోని వైట్‌ఫీల్డ్ ప్రాంతాలు ఈ ఏడాది దేశీయ నివాస సముదాయ మార్కెట్‌ను లీడ్ చేస్తాయని తెలిపింది.